REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు

తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో

పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు

సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 172 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 04-01-2025 | పేజీలు : 5

# పైసా ఖర్చు లేకుండా హెచ్ఐసీసీ నిర్మాణం!

- ఆలోచనలే పెట్టుబడిగా సంపద సృష్టించాలి
- దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణలోనే
- ఏపీ అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్య
- ఘనంగా ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు ప్రారంభం



**హైదరాబాద్, జనవరి 3 (జనస్వరం) :** వినూత్న ఆలోచనలే పెట్టుబడిగా సంపదను సృష్టించవచ్చని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. సంపద సృష్టించాలంటే డబ్బే ప్రధానం కాదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో తెలుగుదేశం పాత్ర కీలకమని.. ఒక్క ఆలోచనతో రూపాయి ఖర్చు పెట్టకుండా హెచ్ఐసీసీ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణలో ఉండే తెలుగువారి కంటే విదేశాల్లో ఉంటున్నవారే తెలుగు భాషను, సంప్రదాయాలను కాపాడుతున్నారని వ్యాఖ్యానించారు. శుక్రవారమిక్కడ ప్రారంభమైన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలో చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. మహాసభల సావనీంను, తెలుగు ఏంజిల్స్ లోగోను ఆవిష్కరించారు. డబ్బుకన్నా ఆలోచనలే పెట్టుబడిగా పెట్టి సంపద సృష్టించవచ్చన్నారు. "1996లో నేను సీఎం అయ్యేనాటికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఆ సమయంలో భారీ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చే యాలన్న ఆలోచన వచ్చింది. దీనిపై దుబాయ్ ప్రభుత్వంతో సంప్రదించా. హైటెక్స్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిస్తే ఎమ్మార్ ప్రాపర్టీసలో విల్లాలకు స్థలం ఇస్తామని ప్రతిపాదించా. అంతే, ఒక్క పైసా ఖర్చుపెట్టకుండా హెచ్ఐసీసీ ఆవిర్భవించింది. నాడు విజన్ 2020ను ప్రతిపాదిస్తే కొందరు ఎగతాళి చేశా రు. 20 ఏళ్ల కిందట ఈ ప్రాంత అభివృద్ధికి వేసిన పునాదుల ఫలితంగానే ఇప్పుడు తెలంగాణ దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయమున్న రాష్ట్రంగా ఎదిగింది. దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన పీవీ నరసింహారావు తెలుగు బిడ్డ కావడం మనకు గర్వకారణం. ఆయన చేపట్టిన సంస్కరణలను నేను అందిపుచ్చుకుని ఐటీ రంగానికి ప్రాధాన్యమిచ్చా. ఇప్పుడు అమెరికాలో అత్యధిక తలసరి ఆదా యం ఉన్నది తెలుగు వారికే. 2023-24లో మనదేశం నుంచి 3.30 లక్షల మంది విద్యార్థులు అమెరికా వెళితే అందులో 50% తెలుగువారే. నాలెడ్జ్ ఎకానమీ తెలుగువారి సొంతం" అని చంద్రబాబు చెప్పారు. ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఏ దేశానికి వెళ్లినా జన్మభూమిని మరచిపోవద్దని, సొంత ప్రాంతానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ విజన్-2047 ప్రతిపాదిస్తే తాను 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను ప్రతిపాదించినట్లు చెప్పారు. ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దని, పొట్టి శ్రీరాములు దీక్ష వల్లే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని, అలాంటి మహనీయులను గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. తె లుగు సినీ పరిశ్రమ ప్రపంచ మార్కెట్‌లో భాగస్వామిగా ఎదిగే స్థాయికి చేరడం ప్రశంసనీయమని ఆయన అన్నారు.

**దక్షిణాదిన జనాభా తగ్గుతోంది**

దక్షిణాదిన జనాభా తగ్గుతోందని చంద్రబాబు అన్నారు. 2047 తర్వాత మనదేశంలో వృద్ధులే ఎక్కువగా ఉంటారని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ వంటి దేశాలు మన దేశం నుంచి మనుషులను పంపించమని కోరుతున్నాయని.. అలాంటి దుస్థితి మనకు రాకూడదని అన్నారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారని.. 'నో కిడ్స్.. బెటర్ ఎంజాయ్' అనే పాలసీతో వెళుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**తెలుగురాష్ట్రాల అభివృద్ధిలో యువత కీలకం : ఇందిరా దత్**

తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు వి.ఎల్.ఇందిరాదత్ అన్నారు. ఇందుకోసం రెండు ప్రభుత్వాలు సహకరించుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలను సంఘటితం చేయడమే సమాఖ్య లక్ష్యమని చెప్పారు.

## నేటి నుంచి జూనియర్ కాలేజీల్లోనూ
# మధ్యాహ్న భోజనం

- 475 కాలేజీల్లో 1.48 లక్షల విద్యార్థులకు అమలు
- విజయవాడలో ప్రారంభించనున్న మంత్రి లోకేశ్



అమరావతి, జనవరి 3 (జనస్వరం) : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీల్లో శనివారం నుంచి ప్రారంభం కానుంది. విజయవాడలోని పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే 1.48 లక్షలమంది ఈ పథకం వల్ల నేరుగా లబ్ధి పొందనున్నారు. ఈ పథకంలో భాగంగా.. 398 కాలేజీలను సమీపంలోని పాఠశాలలకు అనుసంధానం చేశారు. ఆ పాఠశాలల్లో భోజనం తయారు చేసి కాలేజీలకు పంపుతారు. మిగిలిన 77 కాలేజీలను సెంట్రలైజ్డ్ కిచెన్‌లకు అనుసంధానించారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో మిగిలిన కాలానికి రూ.27.39కోట్లు ఖర్చు చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరంలో రూ.85.84కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది. కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజన పథకం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉంది. వైసీపీ ప్రభుత్వం దానిని రద్దుచేసింది. ఆ నిర్ణయం పేద విద్యార్థులపై ప్రభావం చూపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటర్ విద్యలో సంస్కరణలు ప్రారంభించింది. విద్యార్థుల సంఖ్యను పెంచడం లక్ష్యంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసింది. మధ్యాహ్న భోజన పథకం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించింది. దీంతో ఈ పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొస్తోంది. అలాగే వచ్చే ఏడాది నుంచి ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందించాలని నిర్ణయం తీసుకుంది.

# విమానాశ్రయాలకు తెలుగుదనం

- సాంస్కృతిక చిహ్నాలతో సొబగులు
- గన్నవరం, భోగాపురంలలో కూచిపూడి నృత్య ఆకృతులు
- బెజవాడ ఎయిర్‌పోర్టులో అమరావతి థీమ్ సైతం
- సంప్రదాయం ఉట్టిపడేలా డిజైన్ల తయారీ
- జూన్ నాటికి గన్నవరం విస్తరణ పూర్తి కావాలి
- 2026 జూన్‌నాటికి భోగాపురం అందుబాటులోకి..
- కొత్తగా మరో ఏడు విమానాశ్రయాల నిర్మాణం
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష





**అమరావతి, జనవరి 3 (జనస్వరం) :** రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలను, కొత్తగా కట్టేవాటినీ, ప్రతిపాదన దశలో ఉన్నవాటినీ తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విమానాశ్రయంలోకి అడుగుపెట్టిన ప్రయాణికులకు అడుగడుగునా సంప్రదాయం కళ్లకు కట్టాలని సూచించారు. ఆ విధంగా డిజైన్లు సిద్ధంచేయాలని సూచించారు. గన్నవరం ఎయిర్‌పోర్టు టెర్మినల్‌లో కూచిపూడి నృత్య ఆకృతులు, అమరావతి థీమ్ ఉండేలా ఆకృతులు ఉండాలన్నారు. శుక్రవారం రాష్ట్రంలోని విమానాశ్రయాలపై పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మౌలిక సదుపాయాలు, రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి, రాష్ట్ర ఏవియేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. "రాష్ట్ర రాజధానిలో ప్రతిష్ఠాత్మకంగా గన్నవరం విమానాశ్రయాన్ని తయారుచేయాలి. ఈ ఏడాది జూన్ నాటికి విస్తరణ పనులన్నీ పూర్తికావాలి. ఈ విమానాశ్రయంలోకి బయట నుంచి వచ్చినవారికైనా, గన్నవరం నుంచి వెళ్తున్నవారికైనా రాష్ట్ర నృత్య సంప్రదాయం కళ్లకు కట్టినట్టు కనిపించాలి. భోగాపురం విమానాశ్రయం పనులు వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి. ఈ విమానాశ్రయంలోకి ప్రవేశించగానే కూచిపూడి నృత్యభంగిమలతో కూడిన చిత్రాలూ .. ఆకృతులూ కనిపించేలా అందంగా ముస్తాబు చేయాలి" అని సీఎం నిర్దేశించారు. కాగా, గన్నవరం .. భోగాపురంతోపాటు... దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం, నాగార్జున సాగర్, తుని-అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలు.. ఇలా ఏడు చోట్ల కొత్తగా చేపడుతున్న విమానాశ్రయాలపైనా ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. శ్రీకాకుళంలో విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో స్పష్టతను ఇచ్చేలా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు దీనిపై పని చేయాలని చంద్రబాబు కోరారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళంలో ఫ్రీఫీజబిలిటీ పూర్తయిందని అధికారులు వివరించారు.

**ఏడు... అడుగులు**

కుప్పంలో ప్రతిపాదించిన ఎయిర్‌పోర్టు ప్రాంతాన్ని ఎయిర్‌పోర్టు అ?థారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సందర్శించింది. ఫీజిబిలిటీ (సాధ్యాసాధ్యాలు) నివేదికను అందించింది. దీనిపై అ?థారిటీ నుంచి ఎన్‌ఓసీ రావాల్సి ఉంది. అవసరమైన 1,250 ఎకరాల భూమిని ఏఏఐ గుర్తించింది. ఆ భూమిని కలెక్టరు అప్పగించారు. తొలిదశలో 483 ఎకరాలను రన్‌వే కోసం అందించారు. రెండోదశలో 567 ఎకరాలను భవన నిర్మాణాల కోసం సిద్ధం చేశారు. శ్రీకాకుళం విమానాశ్రయం కోసం 1,383.71 ఎకరాలను సమీకరించాలని నిర్ణయించారు. రన్‌వే కోసం 480.46 ఎకరాలు, విమానాశ్రయం కోసం 525 ఎకరాలు ప్రాథమికంగా సేకరించాలని భావించారు. దగదర్తి విమానాశ్రయ నిర్మాణాన్ని తెలుగుదేశం ప్రభుత్వమే ప్రారంభించింది. 1,379 ఎకరాల్లో నిర్మించాలని అ ప్పట్లో కార్యాచరణను రూపొందించారు. అందులో 635 ఎకరాల కోసం భూసేకరణను తెలుగుదేశం ప్రభుత్వం గతంలోనే చేపట్టింది. మరో 745 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. ఈ విమానాశ్రయానికి అనుమతులన్నీ ఉన్నాయి. ఈ ప్రాంతంలో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికితోడు ఈ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి చెందనుంది. దీన్నిదృష్టిలో ఉంచుకుని శ్రీసిటీ సెజ్‌లో ఎయిర్ స్ట్రిప్‌ను కూడా తేవాలన్న యోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఒంగోలు ఎయిర్‌పోర్టు కోసం 657 ఎకరాలను గుర్తించారు. దీనిపై ఫీజిబిలిటీని అధ్యయనం చేయాల్సి ఉంది. నాగార్జునసాగర్ వద్ద 1,570 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక్కడ 500ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. ఇందుకు అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలి. తాడేపల్లి గూడెం ఎయిర్‌పోర్టును 1,123 ఎకరాల్లో నిర్మాణం చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. దీనికి సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఉన్నాయి. దీంతో ఇక్కడ ఫీజిబిలిటీ సమస్యగా మారింది. అన్నవరం-తుని మధ్య ఎయిర్‌పోర్టును నిర్మించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. ఇక్కడ రైల్వేలైన్, జల వనరులు ఉన్నాయని అధికారులు చెప్పారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వచ్చే వీలుంది. నక్కపల్లిలో స్టీల్‌ప్లాంట్, సిటీ విస్తరణ జరుగుతోంది. ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్టు పెడితే అనుకూలంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం వ్యక్తంచేశారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఎయిర్‌పోర్టు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ : 01 జనవరి 2025,**

**తిథి :** శుద్ధ పాడ్యమి (తె.03:25వ.కు), శుద్ధ విదియ (02తా తె.02:26 వ.కు), **నక్షత్రం :** ఉ/షాఢ (రా.11:48వ.కు),

**బ్రహ్మ ముహూర్తం :** తె.04:55ల తె.05:43

**రాహుకాలం :** మ.12:01ల మ.01:23,

**యమగండం :** ఉ.07:54 ఉ.09:16,

**వర్జ్యకాలం :** ఉ.08:01ల ఉ.09:16,

## ఈ రోజు నమాజ్ వేళలు

**తేదీ : 01 జనవరి 2025**

**ఫజర్ :** తెల్లవారుజామున గం. 05:29

**సూర్యోదయం :** ఉదయం గం. 06:44

**జొహర్ :** మధ్యాహ్నం గం. 12:24

**అసర్ :** సాయంత్రం గం. 03:38

**మఘ్రిబ్ :** సాయంత్రం గం. 06:02

**ఇష :** రాత్రి గం. 07:18




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# దేశ రాజకీయాలను శాసిస్తున్నది వారేనా?

ఇప్పుడు ఎన్నికలంటే.. పార్టీలు వర్సెస్ పార్టీలులా కనిపించడం లేదు. పొలిటికల్ కన్సల్టెన్సీలు వర్సెస్ పొలిటికల్ కన్సల్టెన్సీలులా నడుస్తోంది... ఫలితాలు ఎలా ఉంటాయన్నది పక్కన పెడితే దేశ రాజకీయాల్లో ఎన్నికల వ్యూహకర్తల పాత్ర పెరుగుతున్నది వాస్తవం.. ఇది మారుతున్న నేటి మోడరన్ రాజకీయానికి నిదర్శనమని పలువురు అంచనా వేస్తున్నారు. ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని మలచడంలోనూ, నాయకులకు పాజిటివ్ ఇమేజ్ తీసుకురావడంలోనూ వ్యూహకర్తల పాత్ర చాలానే ఉంటుంది. అదే సమయంలో వ్యూహకర్తల ద్వారానే క్షేత్రస్థాయిలో పరిస్థితులను మలచుకోవచ్చనే అభిప్రాయానికి రాజకీయ నాయకులు వస్తున్నారు.. ఈ వింత పోకడ ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో ఒక ప్రధాన పార్టీకి ఘోర పరాభవం తెచ్చిపెట్టింది. రాజకీయాల్లో ప్రజలకు దూరంగా ఉండి కేవలం వ్యూహ్యకర్తలను నమ్ముకుంటే అది నేల విడిచి సాము చేసినట్టు అవుతుందని ఆ పార్టీ అధినేతకు ఆలస్యంగా అర్థం అయింది.. చాలామంది రాజకీయ నేతలు తమ పార్టీ కార్యకర్తలు, నేతలు కన్నా వ్యూహకర్తల బృందాల ఫీడ్ బ్యాక్‌నే ఎక్కువగా నమ్ముతున్నాయి. రాజకీయాల్లో తమ శ్రేణుల అభిప్రాయాల ఆధారంగా నిర్ణయాలు ఉంటేనే శ్రేయస్కరం. కానీ ప్రజలతో నాయకుల సంబంధాలు అంతంతమాత్రంగా మారుతున్న వేళ కన్సల్టెన్సీలు దేశ రాజకీయాలను శాసిస్తున్నాయి. వర్తమాన రాజకీయాల్లో తమ పార్టీ నాయకుడి కీర్తిని పెంచడమే కాకుండా, ప్రత్యర్థుల ఇమేజ్‌ని దెబ్బతీసే ప్రయత్నం కూడా ఎక్కువగా జరుగుతోంది. సోషల్ మీడియా క్యాంపెయిన్లలో ఇదే అసలు ముఖ్యభాగం. దీనికోసం ఎన్నికల వ్యూహకర్తలు ప్రత్యేక బృందాలు నియమించుకుంటున్నారు. అయితే దేశ రాజకీయాలలో ఈ సోషల్ మీడియా క్యాంపైన్ ఒక వికృత క్రీడగా మారింది..

**భారత రాజకీయాలను శాసిస్తున్న కొంతమంది రాజకీయ వ్యూహకర్తలు :**

**ప్రశాంత్ కిషోర్ :** ఇతని పేరు రాజకీయాలంటే అనుభవం వున్నా ఎవరికైనా సుపరిచితమే. భారత రాజకీయాల్లోకి రాకముందు ఐదేళ్లపాటు ఐక్యరాజ్య సమితిలో పనిచేశాడు. జనతాదళ్(యునైటెడ్)కు చెందిన ప్రశాంత్




కిషోర్‌ను పౌరసత్వ సవరణ చట్టం (2019)పై పార్టీ అధిపతి నితీష్ కుమార్‌ని విమర్శించినందుకుగాను 2020 పార్టీ నుండి బహిష్కరించారు. 2012 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో 3వ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యేందుకు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీకి సహాయం చేయడానికి కిషోర్ తన మొట్టమొదటి ప్రధాన రాజకీయ ప్రచారం చేసాడు. 2014 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ సంపూర్ణ మెజారిటీని సాధించడానికి కిషోర్‌కు చెందిన సిటిజెన్స్ ఫర్ అకౌంటబుల్ గవర్నెన్స్ (సీఏజీ) అనే ఎన్నికల ప్రచారమే కీలక భాగం. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో జేడీయూ-ఆర్‌జేడీ కాంగ్రెస్ కూటమికి, 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో, 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి, 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆప్‌కి, 2021లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ తరుపున, 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో మమతా పార్టీకి పనిచేసిన అనుభవం వుంది. ఇండియా టుడే నివేదించిన ప్రకారం, రాజకీయ పార్టీలు లేదా నాయకులకు సలహా ఇచ్చినందుకు ఇతను రూ.100 కోట్లకు పైగా వసూలు చేస్తున్నాడని వినికిడి. **రాబిన్ శర్మ:** ప్రశాంత్ కిషోర్ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ ప్యాక్)లో మాజీ

## ఎడిటోరియల్

డైరెక్టర్ అయిన రాబిన్ శర్మ, రాజకీయ సంప్రదింపులలో చెప్పుకోదగ్గ వ్యక్తిగా ఎదిగారు. ఐ ప్యాక్‌లో తన నైపుణ్యాలను మెరుగుపరిచిన తర్వాత, అతను షోటైమ్ కన్సల్టెన్సీ (ఎస్టీయూ)ని స్థాపించాడు. 2019 ఎన్నికల ఓటమి తరువాత టీడీపీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావటంలో కీలక పాత్ర పోషించాడు. అలాగే మేఘాలయ, ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల పార్టీల గెలుపుకి కృషి చేశాడు.

**సునీల్ కానుగోలు :** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయం వెనుక అలాగే తెలంగాణ ఎన్నికలలో సునీల్ కానుగోలు పేరు మారుమోగిపోయింది. సునీల్ కానుగోలు గతంలో ప్రశాంత్ కిషోర్ బృందంలో సభ్యుడు, 2014 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి కీలకపాత్ర పోషించాడు, తరువాత ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, కర్ణాటకతో సహా అనేక రాష్ట్రాలలో బీజేపీ విజయవంతమైన ఎన్నికల ప్రచారంలో కూడా కీలక పాత్ర పోషించాడు. భారత్ జోడో యాత్రలో గణనీయమైన పాత్ర పోషించి రాహుల్ గాంధీకి సన్నిహిత సలహాదారుగా ప్రసిద్ధి చెందారు. ఎన్నికల వ్యూహకర్త గతంలో కాంగ్రెస్‌లో చేరడానికి ముందు బీజేపీ, డీఎంకే, అన్నాడీఎంకేలకు పనిచేశారు. ప్రస్తుతం కానుగోలు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ముఖ్య సలహాదారుగా పదోన్నతి పొందారు. ఏదేమైనప్పటికీ గెలుపే లక్ష్యంగా పోటీలో దిగుతున్న కార్పోరేట్ రాజకీయాల్లో వ్యూహకర్తల పేరుతో ఎలాంటి ప్రచారానికైనా దిగిపోతున్న పరిస్థితి సమాజానికి శ్రేయస్కరం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

స్వరూప, అనలిస్ట్

## జనసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు





**మదనపల్లె, జనవరి 3 (జనస్వరం) :** 2025 నూతన సంవత్సరం సందర్భంగా మదనపల్లె అమ్మ చెరువు మిట్ట వద్ద జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత, జాతీయ కాపు నాడు రాయలసీమ కన్వీనర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్ నూతన సంవత్సర వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి కార్యకర్తలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. దారం అనిత మాట్లాడుతూ జనసేన పార్టీని స్థాపించిన నాటి నుంచి ప్రజల మధ్యనే ఉంటూ వారి గిరిజన ప్రాంతాల సమస్యలను తెలుసుకున్న పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు వారి గిరిజనుల డోలి మోత సమస్యకు పరిష్కారమే ధ్యేయంగా ఆ ప్రాంతాల్లో రోడ్లు వేయించి నూతన సంవత్సరంలో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారు. సమస్య ఏదైనా పవన్ కళ్యాణ్ దృష్టికి వస్తే దానికి తప్పక పరిష్కారం లభిస్తుందని చెప్పడానికి ఇంకొక నిదర్శనమన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జనసేన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. నూతన సంవత్సరానికి జనసేన కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వత్, కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, శివ శంకర్, రమణ, అంజి రమేష్, శివ ప్రసాద్, కాజా, షారుక్, దకరాజు ధర్మ, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, కోడిగుడ్లు పంపిణీ



**దెందులూరు, జనవరి 3 (జనస్వరం) :** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు దెందులూరు ఆదిత్య ఫ్యాక్టరీలో ఏలూరు జిల్లా టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతమనేని జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీడీపీ నాయకులు గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, కోడిగుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల అవసరాలు తెలుసుకుని వారికోసం అనుక్షణం తప్పించి వారికి లబ్ధికూర్చే నిజమైన నాయకుడు డైనమిక్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని ప్రభాకర్, పెనుబోయిన మహేష్ యాదవ్, గారపాటి కొండయ్య చౌదరి, సంపంగి వేణుగోపాల తిలక్, సర్పంచ్ తోట ఏసమ్మ, వేమూరి మురళి, ఇప్పిలి వెంకటేశ్వరరావు, ఎన్‌ఆర్‌ఐ విభాగం కొడాలి హరీష్, ఆకుల రామకృష్ణ, నెరుసు మారేశ్వరరావు, బొత్స కిషోర్, మరిదు మాణిక్యం, ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం, కొలుసు నాని, దుసరి మహేష్, మరీదు శ్రీను, కూరపాటి కిషోర్, వైస్ ప్రెసిడెంట్ బార్నాల అప్పారావు, కాజా రాంప్రసాద్, నెదురు సతీష్, నక్క చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం దశల వారీ ఉద్యమం

**- రైతు ఆత్మహత్యలు నివారణకు చర్యలు చేపట్టాలి**
**- అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం వెంటనే అందించాలి**
**- కౌలు రైతులకు రబీ పంటలు రుణాలు ఇవ్వాలి**
**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ సమావేశం డిమాండ్**




**ఏలూరు, జనవరి 3 (జనస్వరం) :** జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం దశల వారీ ఉద్యమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం పిలుపునిచ్చింది. రైతు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని, కౌలు రైతులకు పంటలు ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం ఏలూరు పవర్ పేటలోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు ప్రభుత్వాల విధానాలే కారణమని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలు తప్ప రైతుల ప్రయోజనాలు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వ్యవసాయ నష్టాలతో రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మహత్యలు నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని కోరారు. కోటను ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ వరకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ప్రతి రైతుకు రూ.20వేలు అందించాలన్నారు. ఎటువంటి షరతులు పెట్టకుండా కౌలు రైతులందరికీ పెట్టుబడి సాయం అందించాలని కోరారు. రిజర్వ్ బ్యాంకు ఆదేశాల ప్రకారం ఎటువంటి హామీ లేకుండా ప్రతి కౌలు రైతుకు రూ. 2 లక్షలు వరకు వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలన్నారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలనే ప్రయత్నాలు ఆపాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలు దెబ్బతీసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఈ పథకాల ద్వారా మెట్ట ప్రాంతంలో ఉన్న చెరువులు నింపి ఆ చెరువుల ఆయకట్టు భూములకు సాగునీరు అందేలా చూడాలన్నారు. కొత్తగా బోర్లు వేసుకున్న రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా చేపడుతున్న ఉద్యమంలో రైతులంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, గుర్రం రాంబాబు, బోయపాటి గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నలుగురు అరెస్ట్

**రూ.3 లక్షల 43వేలు విలువగల 68.6 కేజీల గంజాయి స్వాధీనం**



**జగ్గంపేట, జనవరి 3 (జనస్వరం) :** గంజాయి కేసులో నలుగురిని అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామ పోలవరం కెనాల్ వద్ద కారులో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన తరుణ్ కుమార్, ఎస్ జాహిద్, సి ముస్తాకీమ్, మహమ్మద్ జాకీర్ ఖాలను అదుపులో తీసుకున్నామన్నారు. నిందితులను అదుపులో తీసుకునే భాగంలో డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటల సమయంలో కిర్లంపూడి పోలీసులు కిష్టవరం టోల్గేట్ వద్ద విధులు నిర్వహిస్తుండగా యూ.పీ 81 బీడీ 4243 నెంబర్ గల కారు డ్రైవర్ అనుమానాస్పదంగా కారు నడుపుతూ గమనించి కారును అడ్డుకునే ప్రయత్నం చేయగా సిబ్బందిని చంపాలనే ఉద్దేశంతో వారిపై దూసుకు వచ్చారు. దీంతో అక్కడ ఉన్న కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనుమానాస్పదంగా ఉన్న కారులో గంజాయి ఉన్నట్లు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ప్రాణాలు తెగించి గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను 24 గంటల్లో పట్టుకోవడంతో జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్సై సతీష్, వారి సిబ్బంది హెచ్‌సిజె నాగరాజు టిఎస్ దుర్గాప్రసాద్ ఏ జయరాం హోమ్ గార్డ్ ప్రసాద్ గిరిలను ఎస్పీ విక్రమ్ పటేల్ అభినందించారు.

## చింతమనేనికి శుభాకాంక్షలు తెలిపిన మండల టీడీపీ అధ్యక్షుడు మిల్లు బాబు, మోతుకురి నాని



**దెందులూరు, జనవరి 3 (జనస్వరం) :** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, చింతమనేని ప్రభాకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు పావులూరి దశరథరామయ్య, చల్ల చింతలపూడి మాజీ సర్పంచ్ ముమ్మడి మోహన్ రావు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వేమన రాముగౌడ్, గాలాయగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్, పూజారి రాజశేఖర్, టీడీపీ నాయకులు వెన్నమనేని రాజా, మద్దా దయానంద రాజు, పూజారి దుర్గారావు, వేగుంట రాణి కిషోర్, మండల స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆఫర్లు ప్రకటించిన ప్రతాప్ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎస్ మొబైల్ ఎలక్ట్రానిక్స్



**దెందులూరు, జనవరి 3 (జనస్వరం) :** అత్యంత నాణ్యమైన తక్కువ ధరలకు నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా మొబైల్ ఫోన్ కొనేవారికి ఆఫర్లను అందిస్తున్నామని, అన్ని రకాల మొబైల్స్ ఎలక్ట్రానిక్ సామాన్లు దొరుకుతాయని స్థానిక గ్రామానికి చెందిన వివిఎస్ మొబైల్ మరి ఎలక్ట్రానిక్స్. ప్రతాప్ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపుల నిర్వాకులు వేముల ప్రతాప్, వేముల రామకృష్ణ కిషోర్ తెలిపారు. ఏలూరులోని నవయుగ హొటల్ పక్కన రామచంద్రరావు పేటలో ప్రతాప్ మొబైల్, ఎల క్ట్రానిక్ షాపు, వివిఎస్ మొబైల్ షాపు అందరికి అందుబాటు ధరల్లో అన్ని రకాల అన్ని మోడల్స్ మొబై లు సరికొత్త మోడల్ ఆఫర్ మొబైల్స్ తమ వద్ద లభించునని ప్రతాప్ తెలిపారు. ఖాతాదారులు ప్రతి ఒక్కరు తమ మొబైల్ షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఖాతాదారులు అందరికీ వేముల ప్రతాప్, రామకృష్ణ కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్లోక స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు





**కుక్కునూరు, జనవరి 3 (జనస్వరం) :** తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు దళిత, బహుజన, స్త్రీ జనోద్ధరణకు కృషిచేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి శ్లోక మహిళ కరస్పాండెంట్స్ మాదినేని సుజాత, పిచ్చుక రమ్య సుధా పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత కరస్పాండెంట్స్ రమ్య సుధా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్రలో జన్మించారు. ఆధునిక భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా, పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలకు విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉద్యమకారిని అని కొనియాడారు. అనంతరం స్కూల్లో మహిళా ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్, టీచర్స్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పీసా ఎన్నికలను రాజకీయం చేయడం తగదు

- ప్రజలను మభ్యపెడితే సహించేది లేదు
- కూటమి నాయకులు హెచ్చరిక



**చింతపల్లి, జనవరి 3 (జనస్వరం) :** మండలంలోని కొమ్మంగి పంచాయతీ గ్రామ సభ పీసా కమిటీ ఎన్నికలను వైసీపీ నాయకులు రాజకీయం చేయడం తగదని, వారు ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్య పెట్టేందుకు ప్రయత్నించారని ఎన్డీఏ కూటమి నాయకులు ముర్ల బుజ్జిబాబు, చల్లంగి శ్రీను, గసాడి రాజేష్ అన్నారు. మండలంలోని కొమ్మంగి పంచాయతీ కేంద్రంలోని శుక్రవారం నిర్వహించిన పీసా గ్రామ సభ ఎన్నికలలో వైసీపీ నాయకుడు, కొమ్మంగి సర్పంచ్ భర్త, కొంతమంది మాజీ వాలంటీర్లతో కలిసి ఎన్నికలలో పాల్గొన్న ప్రజలను మాయ మాటలు గుప్పించి, ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులకు భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలకు విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. ఈ కారణంగానే పీసా పోలింగ్ అధికారులు గ్రామస్తుల సూచనల మేరకు గ్రామ సభ పీసా ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలిపారు. లేకుంటే పీసా కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేవని, వారి చర్యల వల్ల వాయిదా పడడం బాధాకరమన్నారు. గిరిజనుల అభివృద్ధికి, చట్టాలు హక్కుల పరిరక్షణకు, గ్రామ సభలను బలోపేతం చేసే పీసా కమిటీ ఎన్నికలను ఈ విధంగా రాజకీయం చేయడం వైసీపీ నాయకులకు తగదన్నారు. కొమ్మంగి గ్రామ సభలో జరిగిన పీసా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొమ్మంగి పంచాయతీ కేంద్రంలో జరిగిన పరిస్థితులను పాడేరు నియోజకవర్గం కూటమి నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో చల్లంగి సురేష్, కుడుముల కోటేశ్వరరావు, పండా ఈశ్వరరావు, ముర్ల సత్యనారాయణ, ముర్ల సత్తిబాబు ఆరోపించిన వారిలో ఉన్నారు.

## గిరిజన చట్టాల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తాం

**పీసా కమిటీ ఉపాధ్యక్షురాలు, కార్యదర్శి బాలమ్మ, విజయ్ కుమార్**



**చింతపల్లి, జనవరి 3 (జనస్వరం) :** గిరిజన చట్టాలు హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని కొత్తపాలెం పంచాయతీ పీసా కమిటీ ఉపాధ్యక్షురాలు పాంగి బాలమ్మ, కార్యదర్శి మఠం విజయ్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో గ్రామ సభ నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికలో వారిని పంచాయతీ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నిర్వహించిన గ్రామసభ పీసా ఎన్నికలను పీసా ఎన్నికల నిర్వహణ అధికారి పలాస ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సర్పంచ్ వనగల సోమరత్నం అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికైన ఉపాధ్యక్షురాలు కార్యదర్శి మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాలను పటిష్టంగా అమలుకు తమ వంతు కృషి చేస్తామని, గిరిజన ప్రాంత వనరులను పరిరక్షణకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పాంగి మోహన్ రావు, టీడీపీ సీనియర్ నాయకులు సెగ్గె సత్తిబాబు, సచివాలయ సిబ్బంది సీతారాం, రేగ మాధవి, సావిత్రి, సాయిలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామసభల బలోపేతానికి కృషి

**పీసా ఉపాధ్యక్షుడు రాంబాబు కార్యదర్శి రామలింగం**



**చింతపల్లి/గూడెం కొత్తవీధి, జనవరి 3 (జనస్వరం) :** గ్రామసభ పీసా కమిటీతో గ్రామసభల బలోపేతానికి కృషి చేస్తామని దేవరపల్లి పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మొట్టడం రాంబాబు, కార్యదర్శి కుమ్మరి రామలింగం అన్నారు. శుక్రవారం దేవరపల్లి పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ పీసా కమిటీ ఎన్నికలు మండల విద్యాశాఖ అధికారి, పీసా ఎన్నికల పోలింగ్ అధికారి తగ్గి సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ పీసా కమిటీ ఎన్నికలలో దేవరపల్లి గ్రామసభలో స్థానిక ప్రజలు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాలను పరిరక్షించడమే కాకుండా గిరిజనుల సహజ సంపద అన్యాక్రాంతం కాకుండా పీసా కమిటీ ద్వారా పరిరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పోతురాజు కృష్ణమూర్తి, ఎన్నికల అధికారులుగా విఆర్ఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్య హబ్‌గా నంద్యాల జిల్లాను చేస్తాం

- ప్రతి విద్యార్థి ఒక అబ్దుల్ కలాం కావాలి
- సైన్స్ ఫెయిర్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్





**నంద్యాల, జనవరి 3 (జనస్వరం) :** ఉమ్మడి కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతుందని, జిల్లాను విద్య హక్కుగా ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్పీజి హైస్కూల్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్తాక్ మౌలానా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక అబ్దుల్ కలాం లాగా, అన్ని రంగాల్లో రాణించాలని, ఇటువంటి సైన్స్ ఫేర్ వల్ల వారిలో విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు డిఈఓతో కలసి బహుమతులను అందజేశారు. రాష్ట్రంలో నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం గొప్ప విశేషమన్నారు. జిల్లాలో విద్యార్థుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం వచ్చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు సొంతంగా తయారుచేసినటువంటి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమంత కుమార్, గంగుల శ్రీనివాసరెడ్డి లలిత కుమారి, నిర్వాహకులు సుందర్ సుబ్బారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నాగేంద్ర కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కూటమిలోనే కుమ్ములాటలు

- పీసా ఎన్నికలకు వైసీపీ దూరం
- కార్యదర్శి ఎన్నికలో డిపాజిట్లు కోల్పోయిన జనసేన అభ్యర్థి వీరేంద్ర కుమార్
- స్వతంత్ర కార్యదర్శిగా గెలుపొందిన సత్యనారాయణ



**చింతపల్లి జనవరి 3 (జనస్వరం) :** షెడ్యూల్డ్ ప్రాంతాలలో పీసా చట్టాన్ని పటిష్టం చేసి గ్రామ సభలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీసా కమిటీని నియమించుకునేందుకు పిలుపునిచ్చింది. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలతో పీసా కమిటీలో ఉపాధ్యక్షుడు, కార్యదర్శి ఎన్నికలను శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పీసా కమిటీ పోలింగ్ అధికారి పలాసి పండన్న ఆధ్వర్యంలో చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అధ్యక్షతన నిర్వహించారు. పీసా కమిటీ ఎన్నికలలో రాజకీయ రంగు పులుముకుంది. ఈ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో కూటమి పార్టీ అభ్యర్థులైన కదుల శ్రీనివాసరావు, దూరి రామకృష్ణ, సుర్ల వీరేంద్ర కుమార్‌లు ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పోటీలకు పోటీ చేయగా వారిలో సఖ్యత లేక ఉపాధ్యక్షుడు పోటీకి నేనంటే నేనంటూ బీజేపీకి చెందిన కదుల శ్రీనివాసరావు, టీడీపీకి నుంచి దూరి రామకృష్ణలు పోటీ పడగా కార్యదర్శిగా జనసేనకు సుర్ల వీరేంద్ర కుమార్ పోటీలో నిలబడ్డారు. దీంతో కూటమి పార్టీలో కుమ్ములాటలు మొదలయ్యాయి. ఎన్నికలలో టీడీపీకు చెందిన రామకృష్ణకు 134 ఓట్లు సాధించి ఉపాధ్యక్షుడిగా గెలుపొందగా, శ్రీనివాసరావుకు 96 ఓట్లు పోలయ్యి ఓటమి పాలయ్యారు, స్వతంత్ర అభ్యర్థిగా కార్యదర్శి పదవికి పోటీ చేసిన ముత్యం సత్యనారాయణ 171 ఓట్లతో గెలుపొందడం విశేషం. ఇక కార్యదర్శిగా పోటీ చేసిన జనసేనకు చెందిన వీరేంద్ర కుమార్‌కు మాత్రం కేవలం 15 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఏకగ్రీవంగా ఎన్నుకోవాల్సిన అభ్యర్థులను వారిలో వారికే సఖ్యత లేక స్వతంత్ర అభ్యర్థికి కార్యదర్శిగా అప్పజెప్పడంతో కూటమి పార్టీలో డొల్ల తనం బయటపడిందని పలువురు భావిస్తున్నారు. కాగా పీసా ఎన్నికలలో వైసీపీ తరపు నుంచి ఎవరూ పోటీ చేయకపోవడాన్ని కూటమి పార్టీ నాయకులు వినియోగించుకోలేకపోయారని పలువురు భావిస్తున్నారు. కూటమి పార్టీలు కుమ్ములాడుకొని ఇండిపెండెంట్ వ్యక్తికి కొమ్ముకాశారనే అపవాదు కూడా వినపడుతుంది. కూటమి పార్టీ నాయకులలోనే సమన్వయం లేకపోతే పరిపాలన పరంగా అభివృద్ధి ఏవిధంగా సాధించగలుగుతారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అధినేతలు దృష్టిసారించి కూటమి నాయకులను సమన్వయపర్చకపోతే రాబోయే పంచాయతీ ఎన్నికలలో కూటమి పార్టీల నాయకులను నమ్ముకుంటే, ప్రతిపక్ష పార్టీ వైసీపీ అధికారం చేపట్టే అవకాశాలు లేకపోలేదని పలువురు వాపోతున్నారు. కాగా పీసా ఎన్నికలలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పీసా ఎన్నికలలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పీసా అసిస్టెంట్ పోలింగ్ అధికారులు సిహెచ్ సతీష్ కుమార్, పి చిన్నిబాబు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొమ్మిక పంచాయతీలో పీసా కమిటీ ఎన్నికలు



**కొయ్యూరు, జనవరి 2 (జనస్వరం) :** మండలంలోని కొమ్మిక గ్రామ పంచాయతీలో నిర్వహించిన పీసా ఎన్నికాలు ఎన్నికల అధికారిగా ఎస్ సంధ్య, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సేగ్గే సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు, మార్నింగ్ సెక్షన్‌లో బొడ్డమామిడి, బొర్రంపేట, కొత్త బొర్రంపేట, కర్ణిక పాలెం, డేగల పాలెం, కిత్తలోవ గ్రామాలకు నిర్వహించగా వైస్ ప్రెసిడెంట్‌గా పోటీ చేసినవాళ్లు అల్లం అప్పారావు, అలాగే కాకూరు దేముడు పోటీ చేయగా 249 ఓట్లు రాగా అందులో అల్లం అప్పారావుకి 165 ఓట్లతో గెలుపొందారు, అలాగే కార్యదర్శిగా కొప్పు దేముడు అలాగే అల్లం కన్నయ్య పోటీ చేయగా 249 ఓట్లు రాగా కొప్పు దేవుడికి 150 ఏడూ ఓట్లు వచ్చి గెలుపొందారు, అలాగే ఆఫ్టర్నూన్ సెక్షన్‌లో కొప్పుకొండ, కొమ్మిక, తాళ్లపాలెం, కొత్త తుమ్మల బంధ, పాత తుమ్మల బంధ, రేవళ్లు, ఊరలోద్దు నుండి వైస్ ప్రెసిడెంట్‌గా సీదరి లక్ష్మణరావు, అలాగే సీదరి రమణబాబు పోటీ చేయగా 267 ఓట్లు రాగా సీదరి లక్ష్మణరావుకి 152 ఓట్లతో గెలుపొందారు, అలాగే కార్యదర్శిగా గోరా అప్పలనాయుడు అలాగే గాలి చిన్నారావు, పోటీ చేయగా 267 ఓట్లు రాగా అందులో గోరా అప్పలనాయుడు 149 ఓట్లతో గెలుపొందాడు, అలాగే పిసా ఎన్నికలు ఇటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరిగినందుకు కొమ్మిక పంచాయతీ ప్రజలకు ఎన్నికల అధికారి ఎస్ సంధ్య, కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ సేగ్గే సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**కదిరి, జనవరి 3 (జనస్వరం) :** కదిరి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. తొలిత సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శేషం మహేంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె,తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది గొప్ప శక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ టౌన్ సెక్రటరీ నవీన్, సాయి, కృష్ణ, హరి, నవ్య, కవితా, దీప్తి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**దెందులూరు, జనవరి 3 (జనస్వరం) :** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సింగ్ కాలేజీ సెక్రటరీ కస్పాండెంట్ నూకరాజు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ నూకరాజు మాట్లాడుతూ మహోన్నతమైన సేవా దృక్పథం కలిగినటువంటి వ్యక్తుల జన్మదినోత్సవం, సమాజానికి సేవ చేసే వ్యక్తులు యొక్క గొప్పదనం గురించి తెలియజేస్తూ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సేవలను విద్యార్థులకు, వృద్ధులకు తెలియజేశారు. వారి జన్మదినోత్సవాన్ని వృద్ధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కళాశాల కరస్పాండెంట్ మోటపర్తి రాజా, రిటైర్డ్ మాస్టర్ వెంకటాద్రి, దేవినేని తులసిదాస్, బ్రహ్మం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రావిగూడెం పాఠశాలను సందర్శించిన తెలంగాణ హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి



**కుక్కునూరు, జనవరి 3 (జనస్వరం) :** శుక్రవారం ఎంపీయూపీఎస్ పెదరావిగూడెం పాఠశాలను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్‌టివి శ్రీనివాసు శుక్రవారం సందర్శించారు. శ్రీనివాస స్వగ్రామం పెదరావిగూడెం అవ్వడంతో మమకారం ఏమాత్రం తగ్గకుండా పాఠశాలలో గల మౌలిక వసతులను గమనించి విద్యార్థుల కోసం వెంటనే ప్రధానోధ్యాయురాలు సరోజను వసతుల గురించి అడిగి టాయిలెట్స్ కొరతగా ఉన్న విషయం తెలుసుకుని వెంటనే ఆర్థిక సహకారం అందించారు. తెలంగాణ ప్రధాన న్యాయమూర్తికి పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, స్థానిక సర్పంచ్, గ్రామస్థులు చిరు సత్కారం చేసి మెమొంటో అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పిసా కమిటీ ఎన్నికలు

- 18 గ్రామసభలు ఏకగ్రీవం, 5 చోట్ల పోటీ, 7 వాయిదా
- ఎంపీడీఓ శ్రీనివాసరావు



**చింతపల్లి, జనవరి 3 (జనస్వరం) :** మండలంలోని నిర్వహించిన 30 గ్రామ సభలకు గాను 23 గ్రామసభలలో ఎన్నికలు జరిగాయని చింతపల్లి ఎంపీడీఓ యు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల పరిధిలోని 30 గ్రామసభలకు ఎన్నికలు నిర్వహించగా 18 గ్రామ సభలు ఏకగ్రీవం కాగా, ఐదు గ్రామ సభలకు పోటీ జరిగిందని, ఏడు గ్రామ సభలలో 1/3వ వంతు ఓటర్లు లేక వాయిదా పడినట్లు తెలిపారు. చింతపల్లి, అన్నవరం, పశువుల బంధ, వంగసార, అద్దాల వీధి గ్రామ సభలకు అభ్యర్థులు పోటీకి దిగగా అధికారులు ఎన్నిక నిర్వహించారన్నారు. చౌడుపల్లి, పెదబరడ, రోలంగి, కొమ్మంగి, గొందిపాకల, అంజలి శనివారం, కిటుముల గ్రామ సభలను 1/3వ వంతు ఓటర్లు లేకపోవడంతో ఏడు గ్రామ సభలను వాయిదా వేయడం జరిగిందని ఆయన వివరించారు. వాయిదా పడిన పీసా గ్రామసభలకు ఏడవ తేదీలోగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మండలంలో నిర్వహించిన గ్రామ సభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, నేడు నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు సహకరించి ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని పేర్కొన్నారు.

## హైందవ శంఖారావం సభకు తరలి రండి

**విశ్వ హిందూ పరిషత్ మండల కన్వీనర్ జయరాం**



**ఎన్‌పి కుంట, జనవరి 3 (జనస్వరం) :** హిందూ బంధువులు అంతా హైందవ శంఖారావంలో పాల్గొని హిందువుల సంఘటిత శక్తిని తెలియ జేద్దామని నంబుల పూలకుంట మండల హైందవ శంఖారావం మండల కన్వీనర్ జయరాం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ నేను మీకు రక్ష మీరు నాకు రక్ష మనమందరం దేశానికి ధర్మానికి రక్ష సంఘే శక్తి కలియుగే అంటూ ఆదివారం విజయవాడ గన్నవరం విమానాశ్రయం కేసరపల్లి వద్ద గత నెల రోజుల పాటు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పెద్దలు సభ ఏర్పాట్లను చూస్తున్నారని, అక్కడ జరిగే హైందవ శంఖారావంలో నేను హిందూ ధర్మాన్ని పాటిస్తాను నేను పండుగలకీ దేవాలయాలకు వెళ్ళడమే కాదు, అలానే రథ యాత్రలకే కాదు, అరుణాచల గిరి ప్రదక్షిణకే కాదు, ప్రవచనాలకే కాదు దేవాల యాలకు ఇబ్బంది కలిగినప్పుడు కూడా నేను మన దేశం కోసం ధర్మం కోసం మన భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన మన సనాతన ధర్మాన్ని మూలం అయిన దేవలయాల రక్షణ కోసం నేను వస్తాను అనే ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే శనివారం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడ నుండి జెండా ఊపి మండల కేంద్రం మీదగా బయ లు దేరి వెళ్తుందని ఈ బస్సులో 50 మందికి పైగా తరలి వెళ్తున్నారని తెలిపారు.

## ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డిఓలు




**పర్చూరు, జనవరి 3 (జనస్వరం) :** టీడీపీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని, బాపట్ల, చీరాల, గుంటూరుల ఆర్‌డిఓలు గ్లోరియా, చంద్రశేఖర రావు, కె.శ్రీనివాసరావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరికి వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలి

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**





**బాపట్ల, జనవరి 3 (జనస్వరం) :** విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని, అటువంటి వాటికి నాంది పలికి, అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా, జిల్లా విద్యార్థులు ఎదగాలని, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అభిలషించారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొని సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి, సైన్స్ విద్యావ వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ, సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్‌లో, పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమానికి, శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని, విద్యార్థులను ఇంజినీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది, సైన్స్‌పైనే ఆధారపడి ఉందని, అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం, మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని తెలిపారు. జిల్లాలో ఇంకా మూఢ నమ్మకాలు ఉన్నాయని, వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. మన ఇంజనీర్లు, వైద్యులు ప్రపంచ దశా, దిశనే మారుస్తున్నారని, ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని, ఆయన ఆకాంక్షించారు. రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని, దేశానికి జిల్లా విద్యార్థులు, అంబాసిడర్లు గాను, సైంటిస్టులు గాను ఎదిగి, మార్స్‌నే జయించాలని ఆకాక్షించారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సాధ్యమని అభిప్రాయపడ్డారు. విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలను, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా కొత్తదనం తెలుసుకొని, మీలోని ప్రతిభాపాటవాలను, వెలికి తీయాలన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, మీలో ఉన్న ప్రతిభకు, మీరే కారకులన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని మీరు చేసే అద్భుతాలే ప్రపంచస్థాయిలో గుర్తింపునిస్తాయని తెలిపారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా, మరింత ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. జిల్లా నుండి మొత్తం 25 మండలాల నుండి 175 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శనలో పాల్గొని మొత్తంగా 75 ప్రాజెక్టులను ఏర్పాటుచేసి సులభతరంగా వివరించారు. జిల్లాలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులకు సూచించి, ఆవరణలో ఏర్పాటు చేసిన, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఈఓ పురుషోత్తం, ఉపవిద్యాశాఖ అధికారులు ఎ.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు డి.ప్రసాదరావు, నిరంజన్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, సైన్స్ కో ఆర్డినేటర్లు ఎ.శ్రీనివాసరావు, పవని భాను చంద్రమూర్తి, వై.వై.రావు, సికిందర్, మీర్జాన్, వివిధ మండలాల ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, మాజీ పట్టణ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, జనసేన కర్లపాలెం అధ్యక్షులు శ్రీకృష్ణ, కారుమూరి ఆంజనేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడండి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల, జనవరి 3 (జనస్వరం) :** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఏపీడీ, ఏపీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ జనార్దన్ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పరులు కల్పించడంలో ఏపీడి, ఏపీవోలు నిర్లక్ష్యం చేస్తున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన పనుల్లో లక్ష్యాన్ని సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. లేబర్ బడ్జెట్ కింద వేతన దారులకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో 2.3 లక్షల మంది వేతనదారులు ఉంటే కేవలం 3 వేల మందికి మాత్రమే వందరోజుల పని దినాలు కల్పించడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. జిల్లాలో 6.72 లక్షల హౌసింగ్ మ్యాన్డేస్ ఉన్నప్పటికీ పనులు కల్పించలేకపోయారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధ్వాన రీతిలో ప్రగతి చూపిన అధికారుల ఫైళ్ళను సర్క్యులేట్ చేయాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. పనులు కల్పించే అవకాశాలు ఉన్నచోట కూడా పనులు కల్పించడంలో అశ్రద్ధ చేస్తున్నారన్నారు. లేబర్ బడ్జెట్, సరాసరి దినసరి వేతన కూలీ, గోకులం షెడ్లు తదితర అంశాలలో దిగువ స్థానంలో ప్రగతి ఉండడంపై సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నిస్తూ నిర్దేశించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిస్థాయిలో చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రపంచ దేశాలు మెచ్చిన నేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్



**నంద్యాల, జనవరి 3 (జనస్వరం) :** ప్రపంచ దేశాలు మెచ్చిన నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీసీసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ దేశానికి నీతివంతమైన పాలన అందించిన వ్యక్తి అన్నారు. పాకిస్తాన్, భారతదేశం రెండు దేశాలు సంతాపదినాలు ప్రకటించాయన్నారు. అయిన కేం బ్రిడ్జి నుంచి ఆర్థిక శాస్త్రంలో ట్రై పోస్, ఆక్స్ఫర్డ్ నుంచి ఎంఏడిఫిఎల్ 1962లో హెూనరీస్ కాసా నుండి డిలీట్ 1982 నుంచి 85 వరకు ఆర్బిఐ గవర్నర్‌గా, 1987లో పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నాడన్నారు. ప్రధానిగా పది సంవత్సరాలు పనిచేశారని రోజు 18 గంటలు పని చేసేవారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, సేవల రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, సీనియర్ నాయకులు ఎస్వైడి ప్రసాద్, ఆహమ్మద్ ఖాన్, శ్రీశైలం నియోజకవర్గం కోఆర్డినేటర్ జజ్జర రవిబాబు, బండి ఆత్మకూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు పబ్బతి అబ్రహం, సలాం, ఆనందరావు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి పురపాలక సంఘంలో కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్లు ప్రారంభం



**యలమంచిలి, జనవరి 3 (జనస్వరం) :** పురపాలక సంఘంలో కొన్ని నెలలుగా కుక్కల సంఖ్య అధికమై ప్రజలకు కలిగే ఇబ్బంది దృష్ట్యా ప్రజల నుండి, మీడియా నుంచి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని గౌరవ కౌన్సిల్ ఆమోదంతో అనిమల్ బర్త్ కంట్రోల్-2023 నిబంధనలకు అనుగుణంగా కుక్కలకు జంతు నియంత్రణ ఆపరేషన్‌ను స్థానిక వెటర్నరీ హాస్పిటల్‌లో మొదలైంది. దీనిలో భాగంగా కుక్కలకు వెటర్నరీ డాక్టర్ వారి పర్యవేక్షణలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం ద్వారా కుక్కల జననాల సంఖ్యను తగ్గించే కార్యక్రమం చేపట్టడం జరిగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

# అర్హులందరికీ సదరం సర్టిఫికేట్లు అందించాలి

**కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి, జనవరి 3 (జనస్వరం) :** అర్హులందరికీ సదరం సర్టిఫికేట్లు అందించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని అంశంపై ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చక్రాల కుర్చీలో మంచానికి పరిమితమై నడవలేని స్థితిలో ఉన్న రూ.15 వేలు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారుల సదరం సటిఫికేట్‌ల పరిశీలన కొరకు జిల్లా స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో వైద్య బృందాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అర్హులయిన, అనర్హులను గుర్తించడానికి మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసి టీములుగా ఏర్పాటు చేసుకొని వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో టీములు ఏర్పాటు చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ డిఆర్‌డిఏ పంచాయితీ రాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య, డిఆర్డిఏ పిడి నరసయ్య, డిఎంఎంహెచ్ఓ ఫిరోజ్ బేగం, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డిఎమ్ హెచ్ఓ డాక్టర్ మంజువాణి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు.

# పిల్లి సుభాష్ చంద్రబోస్, అనంతబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ముదునూరి





**శంఖవరం, జనవరి 3 (జనస్వరం) :** నూతన సంవత్సరం సందర్భంగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను, (ఎమ్మెల్సీ అనంత బాబును ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు వారిని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురికి మురళీకృష్ణంరాజు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి తన అభిమా నాన్ని చాటుకున్నారు. అనంతరం ఇరువురితో ముదునూరి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో గడిచిన ఐదేళ్లు సంక్షేమ నామ సంవత్సరాలుగా బాసిల్లాయని, కూటమి ప్రభుత్వం అధికారంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సూపర్ సిక్స్ హామీలు త్వరితగతిన అమలు చేయాలని ముదు నూరి అన్నారు. ఈ కార్యక్రమంలో నాని పల్లి చంటి, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొర బాబు మాగాపు శివ తదితరులు పాల్గొన్నారు.

# హరే రామ భజన బృందానికి కాషాయ కండువాలు పంపిణీ



**శంఖవరం, జనవరి 3 (జనస్వరం) :** పవిత్ర ధనుర్మాసం పురస్కరించుకుని శంఖవరం గ్రామంలో గల హరే రామ భజన బృందానికి శంఖవరం గ్రామానికి చెందిన వెదురుపాక చంటిబాబు గంగా దంపతులు కాషాయ కండువాలు పంపిణీ చేశారు. హరే రామ భజన బృందం ప్రతి ఏడాది ధనుర్మాసంలో గ్రామంలో ప్రతిరోజు తెల్లవారుజామున నగర సంకీర్తన నిర్వహించి, గ్రామంలో గల ఆలయాల్లో పూజలు నిర్వహిస్తారు. వెదురుపాక చంటి గంగ మాట్లాడుతూ విష్ణుమూర్తికి ధనుర్మాసం చాలా ప్రత్యేకమని, ధనుర్మాసంలో లక్ష్మీనారాయణలను పూజించడం పుణ్యప్రదమన్నారు. హిందూ ధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సాంప్రదాయమని, అతి పురాతన సంస్కృతిని అన్నారు. దంపతులు ఇరువురు ఐదుగురికి మహిళలకు చీరలు, పురుషులకు వస్త్రాలు అందజేసి అనంతరం శ్రీరామ చంద్ర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని కలిగి ఉండాలి

**- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ టెక్నాలజీకల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పింజల వీర విజయ్ బాబు**



**వేటపాలెం, జనవరి 3 (జనస్వరం) :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని, లక్ష్యం లేని చదువు, చుక్కాని లేని నావ లాంటిదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ టెక్నలజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పింజల వీర విజయ్ బాబు సూచించారు. వేటపాలెం మండలంలోని రామానగర్‌లోని, శ్రీ వివేకా హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు, అవగాహనా సదస్సు నిర్వహించారు. జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలే లక్ష్యంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వలేటి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు పాటిబండ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి మహిళా ఉపాధ్యాయుల సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చీరాల, జనవరి 3 (జనస్వరం) :** మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాల కనుగుణంగా, పూలే అడుగుజాడల్లో నడుస్తూ, సమసమాజ స్థాపనకై తపించిన, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను, చీరాల బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చీరాల ఎన్‌జీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమాజ అభివృద్ధికి మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు వరలక్ష్మి, కుమారి, రాధ, న్యాయవాదిలు వినీల, దివ్య, బీసీ ఫెడరేషన్ నాయకులు సిహెచ్ మస్తాన్ రావు, పి.కొండయ్య, యెనుముల యానాది రావు, పేరాల జనార్ధనరావు, వీరాస్వామి, ఆర్.కె.శీలం, ఊటుకూరి వెంకటేశ్వర్లు, ప్రభాకర విశ్వకర్మ, బీసీ ఫెడరేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ ధర్నా**



**చీరాల, జనవరి 3 (జనస్వరం) :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను, పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చీరాల పురపాలక సంఘ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అలాగే కార్మికుల సర్వీస్ ఆధారంగా, పర్మినెంట్ చేయాలని, జీఓ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని, స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ప్రకారం జీతాలు చెల్లించాలని, అదనపు పనులకు, టీఏ, డీఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గత సమ్మెకాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, వినతి పత్రాన్ని, మున్సిపల్ కమిషనర్‌కి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ చీరాల అధ్యక్షులు ఎన్.బాబూరావు, ఏపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) బాపట్ల జిల్లా కన్వీనర్ చిమటా వీరాస్వామి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాంద్ బాషా, గొల్లప్రోలు నాగేశ్వరరావు, చీరాల పురపాలక సంఘ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలలో విన్నర్స్‌గా చీరాల సెయింట్ ఆన్స్ విద్యార్థుల వాలీబాల్ జట్టు

**- విద్య, ఉద్యోగ రంగాలలోనే కాదు**

**- క్రీడారంగంలోనూ మాకు మేమే సాటి అని నిరూపించిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు**



**చీరాల, జనవరి 3 (జనస్వరం) :** ప్రతి ఏడాది నూటికి నూరు శాతం అడ్మిషన్లు సాధిం చటం అత్యుత్తమ కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగాలు సాధించటం అత్యుత్తమ విద్యాఫలితాలు సాధించడమే కాకుండా వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఇతర క్రీడా రంగాలలోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణిస్తూ విద్యా ఫలితాలలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందిన, చీరాల సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు చీరాల కీర్తిప్రతిష్టలను దేశవ్యాప్తంగా మార్మోగిస్తున్నారు. వరుస విజయాల పరంపరలో భాగంగా, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థుల వాలీబాల్ జట్టు జాతీయ స్థాయి పోటీలలో, విన్నర్స్‌గా గెలుపొందినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావులు సంయుక్తంగా తెలిపారు. గుంటూరు ఆర్‌విఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కాలేజీలో, ఇటీవల కలర్డియో సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 20 జట్లతో పోటీపడి, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, వాలీబాల్ జట్టు, గుంటూరు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజి వాలీబాల్ జట్టుపై, ఫైనల్స్‌లో వరుస సెట్‌లలో గెలిచి, విన్నర్స్‌గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. వాలీబాల్ జట్టులో ఆర్.రమణ, జి. తేజారెడ్డి, జి.మైఖెల్, కె.సన్ని, కె.సాయి కుమార్, కె. డేని, డి.చంద్రశేఖర్, కె.ఆంద్రూస్, టి.నాని, జి.సాయికృష్ణ, యన్.చంద్రశేఖర్, యం. రేవంత్‌లు, పోటీలలో పాల్గొన్నట్లు, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని వాలీబాల్ జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలి

**ఆర్డీఓకు వైసీపీ నేతల వినతి**



**పులివెందుల, జనవరి 3 (జనస్వరం) :** వినియోగదారుడి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని వైసీపీ నాయకులు కోరారు. ఆ మేరకు శుక్రవారం ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమం"ను ప్రస్తుత ప్రభుత్వం కుడా కొనసాగిస్తుందని, అయితే పులివెందుల పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఎండీయూ వెహికల్స్ ద్వారా రేషన్ పంపిణీ చేయకుండా వెహికల్స్ కు సంబంధించిన ఆపరేటర్లను కొంత మంది వ్యక్తులు బెదిరించి రేషన్ డీలర్ల ఇంటి దగ్గర ఎండీయూ వెహికల్ ఆపరేటర్లను తమ బయోమెట్రిక్ పరికరాలు ఉపయోగించి ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని వలన ప్రజలకు రేషన్ పంపిణి సరిగ్గ జరగకపోగా అనేక అక్రమాలకు నెలవుగా మారిందన్నారు. దీనిపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వినతులు మా దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వెహికల్స్‌కు స్టాక్ ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలు తుంగలో త్రొక్కుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు ఆటంకం కలిగిస్తున్న వారిపై, చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో మాదిరిగా "ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆర్డీఓని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాషా ప్రెసిడెంట్ రసూల్, జేసియస్ ఇంఛార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్‌లు మూలి మహేష్ రెడ్డి, కో అప్షన్ చంద్రమౌళి సంపత్, ఫకృద్ధిన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.